కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. వంకాయ 35, బెండకాయ 40, పచ్చిమిర్చి 35, టమాటా 27, బజ్జిమిర్చి 40, కాకరకాయ 27, బీరకాయ 38, క్యాబేజీ 15, బీన్స్ 40, క్యారెట్ 43, గోబిపువ్వు 25, దొండకాయ 40, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 25, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 23, సొరకాయ 20, పొట్లకాయ 45, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఆరాధ్యకు స్వర్ణం



పసిడి పతకంతో ఆరాధ్య

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): దక్షిణ భారత జోనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో నగరానికి చెందిన తాళపత్రి ఆరాధ్య పసిడి పతకంతో మెరిసింది. బెంగళూరులో జరిగిన ఈ పోటీల్లో క్యాడెట్ విభాగంలో ఆరాధ్య అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది జరిగిన జాతీయ కరాటే పోటీల్లో ఆరాధ్య కాంస్యం సాధించింది. పసిడి పతకం సాధించిన ఆరాధ్యను ఆమె కుటుంబ సభ్యులు, మిత్రులు, స్థానికులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ప్రస్తుతం ఆరాధ్య మియాపూర్‌లోని రైయాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది.



కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

● కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ కొనియాడారు. హైటెక్స్ సరస్వతి అవధాన పీఠం ఆవరణలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గురువులను గౌరవించడం అందరి బాధ్యత అని అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి

భెల్‌కాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తామని కాలనీ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీం పేర్కొన్నారు. కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం సొసైటీ కార్యాలయ ఆవరణలో సభ్యులు, విశ్రాంతి కార్మికులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీహెచ్‌ఈఎల్ పరిశ్రమలో పనిచేసే ప్రతీ కార్మికుడికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ఇళ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఎంతోమంది సీనియర్ కార్మికులు, కార్మిక సంఘాల పోరాటంతో విద్యుత్‌నగర్ ఏర్పడిందన్నారు. కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. కాలనీ అభివృద్ధి కోసం చేపడుతున్న పనులకు సభ్యులు సహకారం అందించాలని ఆయన కోరారు. సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్మోహనాచారి, కార్యదర్శి వి.రెడ్డి ఈశ్వర్, కోశాధికారి యూసఫ్, డైరెక్టర్లు జయలక్ష్మీ, వెంకటయ్య, సరోజ, రామచంద్రారెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోషిబా కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్

కార్మికులకు అండగా ఐఎన్‌టీయూసీ

● తోషిబా కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్

భెల్‌కాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కార్మికుల పక్షాన నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ మాత్రమేనని తోషిబా కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ కొనియాడారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన తోషిబా కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, వారి హక్కుల సాధన కోసం పోరాటం సాగిస్తున్నామని అన్నారు. గతేడాది కార్మికులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.40 వేల బోనస్ అందేలా చేశామన్నారు. పరిశ్రమలో ప్రతీ కార్మికుడు గౌరవంతో, ఉద్యోగ భద్రతతో పనిచేయాలనేదే ఐఎన్‌టీయూసీ ప్రధాన ధ్యేయమన్నారు. కార్మికులు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామని, కార్మికులను మోసం చేస్తే సంస్థకు భవిష్యత్ ఉండదన్నారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు సంజీవ్‌కుమార్, కోశాధికారి సత్యనారాయణ, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




తనిష్క్‌ను సన్మానించిన తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ సభ్యులు

ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్ విజేతకు సన్మానం

రాయదుర్గం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కజకిస్థాన్‌లో ఇటీవల ముగిసిన ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్-2025లో అద్భుత విజయాలు సాధించిన స్టార్ షూటర్స్ తనిష్క్ మురళీధర్‌నాయుడిని బుధవారం తెలంగాణ రైఫిల్ సంస్థ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా టీఆర్‌ఏ అధ్యక్షుడు అమిత్ సంఘీ మాట్లాడుతూ, తనిష్క్ 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్, జూనియర్ మెన్స్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం, 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ మెన్స్ విభాగంలో బంగారు పతకం గెలుచుకోవడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం తనిష్క్‌కు, షూటింగ్‌లో ప్రతిభ కనబరిచిన ఈషాసింగ్‌కు అమిత్ సంఘీ శుభాకాంక్షలు తెలిపారు.



మూసాపేటలో వినాయకుడి పూజలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, డా.సత్యం శ్రీరంగం



ఓల్డుబోయినపల్లిలో ఎమ్మెల్యే కృష్ణారావును సన్మానించిన వినాయక మండపం నిర్వాహకులు



వివేకానందనగర్‌లోని ఈనాడు కాలనీ గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



అల్లాపూర్: వివేకానందనగర్‌లో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

ఏకదంతా.. నీవే జగమంతా

కూకట్‌పల్లిలో కొనసాగుతున్న వినాయక ఉత్సవాలు

వినాయక నవరాత్రి ఉత్సవాలు కూకట్‌పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం గణపతి మండపాల్లో విఘ్నేశ్వరుడికి భక్తులు పూజలు, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని వరసిద్ధి వినాయక ఆలయం, నాలుగో ఫేజ్‌లోని వినాయక ఆలయం, టీడీపీ సీనియర్ నాయకురాలు జాస్తి రమాదేవి, ధర్మారెడ్డి ఫేజ్-1లో దండమూడి శోభనాద్రి అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఇంటా సంతోషం, ఆనందం నెలకొనాలని భక్తులు, ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, ఆరెకపూడి గాంధీ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, మాధవరం రోజాదేవి, పండాల సతీష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి జోన్ బృందం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి)



కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని గణనాథుడిని దర్శించుకున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



స్నేహపురి కాలనీలో ఏర్పాటు చేసిన లంబోదరుడితో మండపం నిర్వాహకులు



హెచ్ఏఎల్ టౌన్‌షిప్‌లో బాలానగర్ సీఐ నర్సింహ రాజు సన్మానిస్తున్న మండపం నిర్వాహకులు



కూకట్‌పల్లిలోని బొజ్జ గణపయ్య మండపంలో బుజ్జి బాలలు



పీఏఎస్ఆర్ పార్కులో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న కోలాటం మాస్టర్ మహేంద్ర, మహిళలు



బాలానగర్‌లో వినాయకుడి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సతీష్‌గుప్త తదితరులు



వెంకటేశ్వరనగర్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి



ఓల్డుబోయినపల్లిలో బొజ్జ గణపయ్యను దర్శించుకున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్



బాలానగర్ బస్తీలో గణనాథుడికి పూజలు చేసిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



బాలానగర్‌లో వినాయకుడికి హారతి ఇస్తున్న ఎంపీ ఈటల రాజేందర్



ఫతేనగర్‌లో భక్తులకు అన్నం వడ్డిస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



మిత్రాహిల్స్‌లో వినాయకుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కేపీహెచ్‌బీలో వినాయకుడిని దర్శించుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్

ఇంకుడుగుంతల నిర్మాణం తప్పనిసరి

● జలమండలి డైరెక్టర్ శ్రీధర్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని జలమండలి ఆపరేషన్స్ డైరెక్టర్ టీవీ శ్రీధర్ సూచించారు. వర్షపు నీరు వృథాగా పోకుండా ఎక్కడికక్కడే ఇంకుడు గుంతల్లోకి పోయేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా ఇంటింటికీ 100 శాతం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునే కార్యక్రమాన్ని బుధవారం శిల్పా అవెన్యూ కాలనీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జలమండలి డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, 300, అంతకంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాల్సిందేనని అన్నారు. ప్రతి నీటి బొట్టు వృథా కాకుండా ఎక్కడికక్కడ భూమిలోకి ఇంకిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లోనూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. కాలనీ అసోసియేషన్లు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూగర్భ జలాలను పెంచడంలో భాగస్వాములు కావాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. కాలనీలోని కృష్ణ, వెంకట్ నివాసాల్లో ఇంకుడు గుంతలను పరిశీలించి వారిని అభినందించారు. అంతకు ముందు కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఇంకుడు గుంతల సాధ్యాసాధ్యాలపై చర్చించారు. భూగర్భజలాలు పెరిగితే వాటర్ ట్యాంకర్లు బుకింగ్ చేసుకోవాల్సిన పని ఉండదని వివరించారు. అధికారుల సూచనలు, సలహాలతో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకుంటామని కాలనీవాసులు హామీనిచ్చారు. కార్యక్రమంలో సీజీఎం నారాయణ, జీఎం హరిశంకర్, డీజీఎంలు నాగప్రియ, మహ్మద్ షంషీర్, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభాకర్, నారాయణరెడ్డి, కిషోర్‌రెడ్డి, గోవింద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న జలమండలి డైరెక్టర్ టీవీ శ్రీధర్



బోయిన్‌చెరువు వద్ద వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న సిబ్బంది



బోయిన్ చెరువు వద్ద డాగ్ స్క్వాడ్

కొనసాగుతున్న గణేష్ నిమజ్జనాలు

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లిలో ఎనిమిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథుల నిమజ్జనాలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి. మండప నిర్వాహకులు, భక్తులు గణనాథుడిని అందంగా అలంకరించిన వాహనంపై గణపతి బప్ప మోరయా అంటూ శోభయాత్ర నిర్వహించారు. అనంతరం హస్మత్‌పేట బోయిన్‌చెరువు, బతుకమ్మకుంటలో వినాయకులను నిమజ్జనం చేశారు. నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం నాటికి 3,114 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. రాబోయే మూడు రోజుల్లో నిమజ్జనానికి వచ్చే గణనాథుల సంఖ్య పెరిగే అవకాశం ఉండడంతో బోయిన్ చెరువు వద్ద పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. డాగ్ స్క్వాడ్‌తో బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జనాల అనంతరం సిబ్బంది చెరువులో వ్యర్థాలను తొలగిస్తున్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని మోసం

● మహిళపై కేసు నమోదు

బాలానగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని ఓ వ్యక్తి వద్ద డబ్బులు తీసుకుని మోసం చేసిన మహిళపై బాలానగర్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. బాలానగర్‌లోని ఆదర్శనగర్‌కు చెందిన విజయ్‌కుమార్‌కు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్‌లో ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహించే గీతతో పరిచయమైంది. డబ్బులిస్తే డబుల్ బెడ్ రూం ఇళ్లు వచ్చేలా చూస్తానని ఆమె విజయ్‌తో చెప్పింది. గీత మాటలు నమ్మిన ఆయన రూ.2.5లక్షలు ఇచ్చాడు. రోజులు గడుస్తున్న డబుల్ బెడ్ రూం లిస్టులో అతని పేరు రాలేదు. ఈ విషయంపై గీతను అడగగా ఆమె స్పందించలేదు. మోసపోయానని గ్రహించిన విజయ్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు బాలానగర్ సీఐ నర్సింహ రాజు తెలిపారు.



షాదీ ముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే గాంధీ

ఆడబిడ్డలకు ప్రభుత్వం అండ

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాయని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లకు చెందిన 12మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.12 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, పురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా శేరిలింగంపల్లి..

గచ్చిబౌలి/రాయదుర్గం: గ్రేటర్ హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కొండాపూర్‌లో రూ.2.50కోట్లతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మురుగునీటి కాల్వ పనులకు కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, భవిష్యత్‌లో ఆ సమస్య లేకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు.

భయపెడుతున్న బండిళ్లు

● విద్యుత్ స్తంభాలకు ప్రమాదకరంగా కేబుల్ వైర్లు
● పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని అధికారులు
● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

భెల్‌కాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ భెల్ ఎంఐజీకాలనీలో ప్రధాన, అంతర్గత రహదారులపై ఉన్న విద్యుత్ స్తంభాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యంతో స్తంభాలు పక్కకి ఒరిగి ప్రమాదకరంగా మారాయి. మూడు దశాబ్దాల క్రితం కాలనీ ఏర్పడినప్పుడు వేసిన స్తంభాలు శిథిలావస్థకు చేరుకోగా, వాటికి కేబుల్ వైర్లను కట్టడంతో మరింత ప్రమాదకరంగా మారాయి. పిచ్చుక గూళ్ల మాదిరిగా స్తంభాలపై వైర్లు ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



విద్యుత్ స్తంభాలకు చుట్టిన కేబుల్ వైర్లు



నిర్వహణపై నిర్లక్ష్యం..

విద్యుత్ స్తంభాలపై కేబుల్ ఆపరేటర్లు ఇష్టానుసారంగా వైర్లను తగిలించడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. స్తంభాలకు వైర్లను వేలాడదీయడంతో పాటు స్తంభాలకు ఏర్పాటు చేసిన బాక్సులకు అక్రమంగా విద్యుత్‌ను సైతం వినియోగించుకుంటున్నారు. పెద్ద ఎత్తున కేబుల్ వైర్లు వేలాడదీస్తుండడంతో తరచూ మంటలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను కట్టాలంటే సంబంధిత శాఖకు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అయితే కేబుల్ ఆపరేటర్లు ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. స్తంభాల పటిష్ఠతను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అధికారులు వాటి నిర్వహణపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. అధిక బరువుతో స్తంభాలు ఒరిగిపోగా మరమ్మతులు చేపట్టి అధికారులు చేతులు దులుపుకున్నారని, వైర్లను మాత్రం తొలగించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడుతున్నాయని కాలనీవాసులు అంటున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. చెట్ల కొమ్మలను తొలగించకపోవడం, విద్యుత్ దీపాలు సక్రమంగా వెలగక పోవడం వంటి సమస్యలు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



చందానగర్ హుడాకాలనీలో శివశక్తియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. వినాయకుడి తొండంపై శివుడు, భుజంపై పార్వతీ దేవి, అరచేతిలో, చెవుల్లో, కిరీటంలో, ఇతర శరీర భాగాల్లో నారదుడు, అనంత పద్మనాభస్వామితో పాటు పలువురు దేవుళ్లు ఉన్నారు. ఇంతటి ప్రత్యేకత ఉన్న ఈ గణేశుడికి పూజలు చేయడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

- చందానగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి)



గంగారంలో గణేశుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు



హైదర్‌నగర్ మిత్రహిల్స్‌లో వినాయకుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు



వెంకటేశ్వరనగర్‌లో గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి

గణపతికి ఘన పూజలు

చందానగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): వినాయకచవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాల్లో బుధవారం భక్తులు పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద అన్నప్రసాద వితరణ చేశారు.హుడాకాలనీ మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి బుధవారం విశేష పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. గంగారంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు హఫీజ్‌పేట్ డివిజన్ నాయకుడు బలింగ్ గౌతమ్‌గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, ఉరిటి వెంకట్రావు, మిర్యాల ప్రీతం, శ్రీనివాస్ ఉన్నారు. తారానగర్ వీకర్‌సెక్షన్ కాలనీ, పాపిరెడ్డి కాలనీ నందయ్య నగర్, రాజీవ్ గృహకల్ప మొయిన్ రోడ్డు చౌరస్తా తదితర ప్రాంతాల్లో అన్నప్రసాద వితరణ చేశారు.



కొండాపూర్ శ్రీరాంనగర్ ఎ-బ్లాక్‌లో గణపతి పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు చాంద్‌పాషా, రాజుయాదవ్ తదితరులు



ఆల్విన్‌కాలనీ చక్రధరినగర్‌లో చతుర్భుజ వినాయకుడి పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు



హుడా కాలనీ వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్, వెంకట్రావు తదితరులు



హఫీజ్‌పేటలో గణపతి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీకాంత్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్



తనిష్క్‌ను సన్మానించిన తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ సభ్యులు

ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్ విజేతకు సన్మానం

రాయదుర్గం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కజకిస్థాన్‌లో ఇటీవల ముగిసిన ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్-2025లో అద్భుత విజయాలు సాధించిన స్టార్ షూటర్స్ తనిష్క్ మురళీధర్‌నాయుడును బుధవారం తెలంగాణ రైఫిల్ సంస్థ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా టీఆర్‌ఏ అధ్యక్షుడు అమిత్ సంఘీ తనిష్క్‌ను అభినందించారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన ప్రతిభ కనబరిచిన ఈషాసింగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తనిష్క్ 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్, జూనియర్ మెన్స్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం, 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ మెన్స్ విభాగంలో బంగారు పతకం గెలుచుకోవడం గర్వంగా ఉందన్నారు.



కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

● కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): హైటెక్స్ సరస్వతి అవధాన పీఠం ఆవరణలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్‌స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని కొనియాడారు. గురువులను గౌరవించడం మన బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.

విద్యుత్‌నగర్ అభివృద్ధికి కృషి

భెల్‌కాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని కాలనీ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీం పేర్కొన్నారు. కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సొసైటీ కార్యాలయ ఆవరణలో సభ్యులు, విశ్రాంతి కార్మికులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీహెచ్‌ఈఎల్ పరిశ్రమలో పనిచేసే ప్రతీ కార్మికుడికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ఇళ్ల నిర్మాణాలు జరిగాయని, ఎంతోమంది సీనియర్ కార్మికులు, కార్మిక సంఘాల పోరాటంతో విద్యుత్‌నగర్ ఏర్పడిందన్నారు. కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. కాలనీ అభివృద్ధి కోసం చేపడుతున్న పనులకు సభ్యులు సహకారం అందించాలని కోరారు. సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్మోహనాచారి, కార్యదర్శి వి.రెడ్డి ఈశ్వర్, కోశాధికారి యూసఫ్, డైరెక్టర్లు జయలక్ష్మి, వెంకటయ్య, సరోజ, రామచంద్రారెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న చంద్రశేఖర్ తదితరులు

ఐఎన్‌టీయూసీతోనే కార్మిక సంక్షేమం

● తోషిబా కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్

భెల్‌కాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కార్మికుల పక్షాన నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ మాత్రమేనని తోషిబా కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తోషిబా కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, వారి హక్కుల సాధన కోసం పోరాటం సాగిస్తున్నామన్నారు. గతేడాది కార్మికులకు ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి రూ.40 వేల బోనస్ అందేలా చేశామన్నారు. పరిశ్రమలో ప్రతీ కార్మికుడు గౌరవంతో, ఉద్యోగ భద్రతతో పనిచేయాలనేదే ఐఎన్‌టీయూసీ ప్రధాన ధ్యేయమన్నారు. కార్మికులు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామని, కార్మికులను మోసం చేస్తే సంస్థకు భవిష్యత్ ఉండదన్నారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఓ.ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుందరాంగుడు, ఉపాధ్యక్షుడు సంజీవ్‌కుమార్, కోశాధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా శేరిలింగంపల్లి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గచ్చిబౌలి/ రాయదుర్గం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేసున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కొండాపూర్‌లో రూ.2.50కోట్లతో సీసీ రోడ్లు, బీటీ రోడ్డు, మురుగునీటి కాల్వ పనులకు కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రాజరాజేశ్వరీనగర్, ఓయూ కాలనీ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని, అందులో భాగంగానే నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వరదనీటి కాల్వలు ఏర్పాటు చేశామన్నారు. సీఎం సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, భవిష్యత్‌లో ఆ సమస్య లేకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి డివిజన్ పరిధిలో..

గచ్చిబౌలి డివిజన్‌లో రూ.1.56 కోట్లతో సీసీ రోడ్డు, వరదనీటి కాల్వ పనులకు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గోపన్‌పల్లి డైమండ్‌హిల్స్, టీఎన్‌జీఓ కాలనీ, నానక్‌రాంగూడ, జీపీఆర్‌ఏ క్వార్టర్స్ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

హైదర్‌నగర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద బిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా ఇస్తున్నాయని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బుధవారం వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లకు చెందిన 12మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.12 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, పురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరాధ్యకు స్వర్ణం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): దక్షిణ భారత జోనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో నగరానికి చెందిన తాళపత్రి ఆరాధ్య పసిడి పతకంతో మెరిసింది. బెంగళూరులో జరిగిన ఈ పోటీల్లో క్యాడెట్ విభాగంలో ఆరాధ్య అగ్రస్థానంలో నిలిచింది. గత ఏడాది జరిగిన జాతీయ కరాటే పోటీల్లో ఆరాధ్య కాంస్యం సాధించింది. మియాపూర్‌లోని రైయాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో ఆరాధ్య శిక్షణ తీసుకుంటోంది.

చరస్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

● మరో కేసులో గంజాయి విక్రేత

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): హిమాచల్‌ప్రదేశ్ నుంచి చరస్ మాదక ద్రవ్యాన్ని హైదరాబాద్‌కు సరఫరా చేసి, నగరంలో గుట్టుగా విక్రయిస్తున్న నిందితుడి ఆటకట్టించారు ఎక్సైజ్ పోలీసులు. అతడి వద్ద నుంచి 94.2 గ్రాముల సరుకు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి భీమవరానికి చెందిన జోగి వంశీకృష్ణ హిమాచల్‌ప్రదేశ్‌లోని కథోలి ప్రాంతంలో ఓ దాబాను నిర్వహించాడు. వ్యాపారంలో నష్టాలు రావడంతో దాన్ని మూసివేశాడు. అక్కడ లీగల్‌గా ప్రజలు వినియోగించే చరస్ మాదకద్రవ్యం (గంజాయి మొక్కలపై మంచుతో ఏర్పడే జిగురు) వంశీకృష్ణ వినియోగించేవాడు. దాబా మూసివేసి హైదరాబాద్‌కు వచ్చిన వంశీకృష్ణకు ఇక్కడ డ్రగ్స్‌కు డిమాండ్ ఎక్కువ ఉన్న విషయం తెలిసింది. దీంతో హిమాచల్ ప్రదేశ్ వెళ్లి అక్కడ చరస్‌ను కొనుగోలు చేసి నగరానికి తెచ్చి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు శేరిలింగంపల్లి అప్రోచ్ రోడ్డు అండర్ పాస్ వద్ద చరస్ విక్రయిస్తున్న నిందితుడిని పట్టుకొని అరెస్టు చేశారు. మరో కేసులో గంజాయి విక్రయిస్తున్న స్మగ్లర్ సంతోష్‌ను అరెస్టు చేశారు. అతడి వద్ద కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలి

ఎర్రగడ్డ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను చిన్న వయసు నుంచే సన్మార్గంలో నడిపించేందుకు టీచర్లు కృషి చేయాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లయన్ ఎస్.మనోహర్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎర్రగడ్డ జీటీఎస్ కాలనీలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనిని ఆయన ప్రారంభించారు. లయన్స్ క్లబ్ దిల్‌సుఖ్‌నగర్ శాఖ అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్లు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ లక్ష్మీమూర్తి, ఎస్.పవన్ కుమార్, మనోజ్, చంద్రమోహన్, రవి, నాగేష్, పల్లి హరికృష్ణ పాల్గొన్నారు.

హాష్ ఆయిల్ పట్టివేత

● ముగ్గురు నిందితుల అరెస్టు

బోరబండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా హ్యాష్ ఆయిల్ కలిగి ఉన్న ముగ్గురు నిందితులను బోరబండ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ కాశయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఏజీ కాలనీ వద్ద ముగ్గురు యువకులు హాష్ ఆయిల్‌తో తిరుగుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మంగళవారం రాత్రి 11.45 గంటలకు దాడులు నిర్వహించారు. బోరబండ రాజ్‌నగర్‌కు చెందిన వంగా హేమంత్‌గౌడ్, సతీష్, కార్తీక్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 4 గ్రాముల హ్యాష్‌ఆయిల్ ఉన్న 55 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు.

ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉండాలి

● జలమండలి డైరెక్టర్ శ్రీధర్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని జలమండలి ఆపరేషన్స్ డైరెక్టర్ టీవీ శ్రీధర్ సూచించారు. వర్షపు నీరు వృథాగా పోకుండా ఎక్కడికక్కడే ఇంకుడు గుంతల్లోకి పోయేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా ఇంటింటికీ 100 శాతం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునే కార్యక్రమాన్ని బుధవారం శిల్పా అవెన్యూ కాలనీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జలమండలి డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, 300, అంతకంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాల్సిందేనని అన్నారు. ప్రతి నీటి బొట్టు వృథా కాకుండా ఎక్కడికక్కడ భూమిలోకి ఇంకిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లోనూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. కాలనీ అసోసియేషన్లు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూగర్భ జలాలను పెంచడంలో భాగస్వాములు కావాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. కాలనీలోని కృష్ణ, వెంకట్ నివాసాల్లో ఇంకుడు గుంతలను పరిశీలించి వారిని అభినందించారు. అంతకు ముందు కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఇంకుడు గుంతల సాధ్యాసాధ్యాలపై చర్చించారు. భూగర్భజలాలు పెరిగితే వాటర్ ట్యాంకర్లు బుకింగ్ చేసుకోవాల్సిన పని ఉండదని వివరించారు. అధికారుల సూచనలు, సలహాలతో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకుంటామని కాలనీవాసులు హామీనిచ్చారు. సీజీఎం నారాయణ, జీఎం హరిశంకర్, డీజీఎంలు నాగప్రియ, మహ్మద్ షంషీర్, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభాకర్, నారాయణరెడ్డి, కిషోర్‌రెడ్డి, గోవింద్ పాల్గొన్నారు.



ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న జలమండలి డైరెక్టర్ టీవీ శ్రీధర్



రాయదుర్గంలో గుంతలమయంగా మారిన రహదారి



టెలికాంనగర్‌లో అధ్వానంగా ఉన్న రోడ్డు

అధ్వాన రోడ్లు.. అవస్థల ప్రయాణం

రాయదుర్గం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో రోడ్లు కొట్టుకుపోయి అధ్వానంగా మారాయి. వివిధ ప్రాంతాల్లో తాగునీటి, డ్రైనేజీ పైపులైన్లు వేయడం కోసం రోడ్లను తవ్వి వదిలేశారు. దీంతో గుంతలమయంగా మారిన రహదారుల కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రధానంగా గచ్చిబౌలి, రాయదుర్గం, నానక్‌రాంగూడ, గౌలిదొడ్డి, టెలికాంనగర్ తదితర ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. దీనికి తోడు రోడ్లను తవ్విన ప్రదేశాల్లో మట్టికుప్పలను అలానే వదిలేయడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రహదారులు బురదమయంగా మారి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. గుంతల్లో రోజుల తరబడి వరదనీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని పలు కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


> **మరమ్మతులు చేయాలి**
>
> వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. రోడ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించకపోవడం వల్లే ఇలా గుంతలమయంగా మారుతున్నాయి. నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి.
>
> - ఎస్.శేఖర్‌గౌడ్, వాహనదారుడు

భయపెడుతున్న బండిళ్లు

● విద్యుత్ స్తంభాలకు ప్రమాదకరంగా కేబుల్ వైర్లు

● పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని అధికారులు

● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



విద్యుత్ స్తంభాలకు చుట్టిన కేబుల్ వైర్లు

భెల్‌కాలనీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ భెల్ ఎంఐజీ కాలనీలో ప్రధాన, అంతర్గత రహదారులపై ఉన్న విద్యుత్ స్తంభాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యంతో స్తంభాలు పక్కకి ఒరిగి ప్రమాదకరంగా మారాయి. మూడు దశాబ్దాల క్రితం కాలనీ ఏర్పడినప్పుడు వేసిన స్తంభాలు శిథిలావస్థకు చేరుకోగా, వాటికి కేబుల్ వైర్లను కట్టడంతో మరింత ప్రమాదకరంగా మారాయి. పిచ్చుక గూళ్ల మాదిరిగా స్తంభాలపై వైర్లు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



నిర్వహణపై నిర్లక్ష్యం..

విద్యుత్ స్తంభాలపై కేబుల్ ఆపరేటర్లు ఇష్టానుసారంగా వైర్లను తగిలించడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. స్తంభాలకు వైర్లను వేలాడదీయడంతో పాటు స్తంభాలకు ఏర్పాటు చేసిన బాక్సులకు అక్రమంగా విద్యుత్‌ను సైతం వినియోగించుకుంటున్నారు. పెద్ద ఎత్తున కేబల్ వైర్లు వేలాడదీస్తుండటంతో తరచూ మంటలు, నిప్పు రవ్వలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను కట్టాలంటే సంబంధిత శాఖకు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అయితే కేబుల్ ఆపరేటర్లు ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. స్తంభాల పటిష్టతను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అధికారులు వాటి నిర్వహణపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. అధిక బరువుతో స్తంభాలు ఒరిగిపోగా మరమ్మతులు చేపట్టి అధికారులు చేతులు దులుపుకున్నారని, వైర్లను మాత్రం తొలగించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడుతున్నాయని కాలనీవాసులు అంటున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. చెట్ల కొమ్మలను తొలగించకపోవడం, విద్యుత్ దీపాలు సక్రమంగా వెలగక పోవడం వంటి సమస్యలు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదమరిస్తే ప్రమాదం తప్పదు!

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): షాపూర్ నగర్ నుంచి జాతీయ రహదారికి వెళ్లే పైప్‌లైన్ రోడ్డులోని సర్వీస్ రోడ్డు మూలమలుపు వద్ద మ్యాన్ హోల్ శిథిలమై ప్రమాదకరంగా ఉంది. దీంతో మ్యాన్‌హోల్‌లో రెండు కర్రలను పెట్టి దానికి ప్లాస్టిక్ కవర్‌ను చుట్టారు. ఈ దారిలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదమరిస్తే ప్రమాదం తప్పదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు సత్వరం మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.



పగిలిపోయిన మ్యాన్‌హోల్‌లో కర్రలను పెట్టిన దృశ్యం



పద్యాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న చిమ్మపూడి ఫౌండేషన్ నిర్వాహకులు

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

నిజాంపేట, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): నిజాంపేట గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. 4,5 తరగతుల విద్యార్థులకు సుమతీ శతకం, వేమన శతకం పద్యాల పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రభావ, చిమ్మపూడి ఫౌండేషన్ కార్యదర్శి అప్పాజీ శ్రీనివాసులు మాట్లాడుతూ, మాతృమూర్తిని, మాతృ భాషను, మాతృ దేశాన్ని, మాతృ ధర్మాన్ని ప్రేమిస్తూ, వాటి పరిరక్షణకు మనమంతా బాధ్యత తీసుకోవాలన్నారు. మాతృ భాషను ఊపిరిగా భావిస్తూ, ఇతర భాషలను ఆసక్తిగా నేర్చుకోవడంతో పాటు, స్పష్టంగా రాయడం, మాట్లాడటం, చదవడంపై ప్రతీ విద్యార్థి శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్‌లు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. సుమతీ శతకం, వేమన శతకం పద్యాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన దేవశ్రీ, కార్తీక్, శ్రీనిధి, ఆరాజ్య, ధనుష్, ధనుశ్రేయ, తేజాకుమార్, హేమశ్రీ, తనూజ, శ్రీలక్ష్యలను విజేతలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామతులసి, మంజులత, తార, పుష్పలత, శాంతి, ప్రభావతి పాల్గొన్నారు.

రోడ్డంతా చెత్త.. రాకపోకలు ఎట్టా!

షాపూర్‌నగర్, సెప్టంబరు 3(ఆంధ్రజ్యోతి): రోడ్డంతా చెత్తతో నిండిపోవడంతో రాకపోకలు ఎలా సాగించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రోడ్డులో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ఉండడంతో పిల్లలు ఆడుకొనేందుకు అవస్థలు పడుతున్నారు. సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల ముందు పేరుకు పోయిన చెత్తతో విద్యార్థులు, వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని నెలలుగా ఇక్కడ పేరుకు పోయిన చెత్తతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పాఠశాల ముందు బొందలగడ్డ ఉండడంతో అడిగేవారు లేక ఇష్టానుసారంగా స్థానికులు కొందరు తమ ఇళ్లలోని చెత్తను తెచ్చి ఇక్కడ పోస్తుండటంతో చెత్త గుట్టలుగా పేరుకుపోయి పారిశుధ్య సమస్య ఏర్పడుతోంది. పారిశుధ్య కార్మికులు కూడా ఇటువైపు తొంగిచూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెత్త కుళ్లి దుర్వాసన వస్తోందని, దీంతో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించే వారు ముక్కుకు గుడ్డ కట్టుకొని వెళ్లాల్సి వస్తోందని స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికైనా పారిశుధ్య సిబ్బంది ఇక్కడి చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నెహ్రూనగర్ వాసులు కోరుతున్నారు.



నెహ్రూనగర్‌లో ప్రభుత్వ పాఠశాల ఎదురుగా రోడ్డుపై పేరుకుపోయిన చెత్త



స్వామి వివేకానంద విగ్రహం వద్ద నుంచి రంగారెడ్డి నగర్‌కు వెళ్లే దారిలో పేరుకుపోయిన చెత్త

ఇటు చెత్త.. అటు మురుగు!

- కంపుకొడుతున్న పారిశ్రామికవాడ రోడ్లు
- సమస్యల పరిష్కారంపై ఐలా అధికారులు నిర్లక్ష్యం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ పారిశ్రామిక వాడలోని ఏ వీధిలో చూసినా రహదారులపై చెత్త దర్శనమిస్తోంది. రోజుల తరబడి రోడ్లపై చెత్త పడి ఉన్నా.. ఐలా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ దానిని తరలించడంలో నిర్లక్ష్యం చేస్తున్నాడు. దీంతో రహదారిలో పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల ఆ ప్రాంతం నుంచి రాకపోకలు సాగించేవారు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని ప్రయాణికులు, పాదచారులు కోరుతున్నారు.

● గాంధీనగర్‌లోని కవిత పరిశ్రమ సమీపంలోని నాలాలో చెత్త పేరుకుపోయి మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులతో పాటు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మురుగు నీరు నాలా నుంచి సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కవిత పరిశ్రమ సమీపంలోని నాలా నుంచి పొంగుతున్న మురుగు నీరు

గణపయ్యకు ఘనంగా పూజలు

జోరుగా నిమజ్జనాలు



కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్-1లో ఉమా వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడికి 108 రకాల నైవేద్యాలను సమర్పించి కుంకుమార్చన చేస్తున్న భక్తులు



నిజాంపేటలోని మండపంలో.. గ్రామ పెద్ద లీడర్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి,సాయిలు, కుమార్‌యాదవ్ తదితరులు



జీడిమెట్ల గ్రామంలోని మండపంలో పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు సంపత్, మాధవరెడ్డి, మధుసూదన్ తదితరులు

జోన్‌బృందం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంటసర్కిళ్ల పరిధిలోని పలు డివిజన్లలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. కాలనీ చౌరస్తాలు, అపార్టుమెంట్లలో అపార్టుమెంట్‌ల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. కుంకుమార్చనలు, హోమాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మారు, ఊర చెరువుల్లో బుధవారం వరకు 550 విగ్రహాలు నిమజ్జనం చేశారని మున్సిపల్ అధికారి రాఘవాచారి తెలిపారు. సూరారం కట్టమైసమ్మ చెరువులో 5 వేల 846 విగ్రహాలను నిమజ్జనం చేశారని సీఐ సుధీర్‌కృష్ణ వెల్లడించారు.



కొంపల్లిలో ఊర చెరువులో క్రేన్ సహాయం వినాయకుడి నిమజ్జనం చేస్తున్న సిబ్బంది



వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్ తదితరులు



గాజులరామారం డివిజన్ శ్రీరామ్‌నగర్-బిలోని వినాయక మండపం వద్ద పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితరులు



దూలపల్లిలోని తుమ్మార చెరువు వద్ద క్రేన్ సహాయంతో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం



సూరారం కట్టమైసమ్మ చెరువు వద్ద వినాయకుడి నిమజ్జనాలను పరిశీలిస్తున్న సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావు భూపాల్, మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ శంకర్‌రెడ్డి, సూరారం సీఐసుధీర్‌కృష్ణ,జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్



బౌరంపేటలోని వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నిజాంపేటలోని జర్నలిస్టు కాలనీలో అన్నదానం చేస్తున్న మారుతీసాగర్, లాలయ్య, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



కుత్బుల్లాపూర్ డివిజన్‌లో అన్నదానంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్ తదితరులు

ఆలిండియా కూచిపూడి నృత్య పోటీల్లో సత్తాచాటిన 'శ్రీమానస' విద్యార్థులు

జీడిమెట్ల, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఇటీవల కేరళలో జరిగిన ఆలిండియా కూచిపూడి నృత్య ప్రదర్శన పోటీల్లో ప్రతిభ చాటిన శ్రీ మానస స్కూల్ కూచిపూడి నృత్య విద్యార్థులను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భగా ఎంపీ మాట్లాడుతూ, ప్రాచీన కూచిపూడి నృత్యాన్ని విద్యార్థి దశ నుంచే కాపాడుతూ, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చి జాతీయ స్థాయిలో తెలుగు వారి సత్తా చాటేందుకు కృషి చేసిన గురువులకు అభినందనలు అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌యాదవ్, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

చరస్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

● మరో కేసులో గంజాయి విక్రేత

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): హిమాచల్‌ప్రదేశ్ నుంచి చరస్ మాదక ద్రవ్యాన్ని హైదరాబాద్‌కు సరఫరా చేసి, నగరంలో గుట్టుగా విక్రయిస్తున్న నిందితుడి ఆటకట్టించారు ఎక్సైజ్ పోలీసులు. అతడి వద్ద నుంచి 94.2 గ్రాముల సరుకు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి భీమవరానికి చెందిన జోగి వంశీకృష్ణ హిమాచల్‌ప్రదేశ్‌లోని కథోలి ప్రాంతంలో ఓ దాబాను నిర్వహించాడు. వ్యాపారంలో నష్టాలు రావడంతో దాన్ని మూసివేశాడు. అక్కడ లీగల్‌గా ప్రజలు వినియోగించే చరస్ మాదకద్రవ్యం (గంజాయి మొక్కలపై మంచుతో ఏర్పడే జిగురు) వంశీకృష్ణ వినియోగించేవాడు. దాబా మూసివేసి హైదరాబాద్‌కు వచ్చిన వంశీకృష్ణకు ఇక్కడ డ్రగ్స్‌కు డిమాండ్ ఎక్కువ ఉన్న విషయం తెలిసింది. దీంతో హిమాచల్ ప్రదేశ్ వెళ్లి అక్కడ చరస్‌ను కొనుగోలు చేసి నగరానికి తెచ్చి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు శేరిలింగంపల్లి అప్రోచ్ రోడ్డు అండర్ పాస్ వద్ద చరస్ విక్రయిస్తున్న నిందితుడిని పట్టుకొని అరెస్టు చేశారు. మరో కేసులో గంజాయి విక్రయిస్తున్న స్మగ్లర్ సంతోష్‌ను అరెస్టు చేశారు. అతడి వద్ద కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.



బాలయ్యనగర్‌లో బురదమయంగా మారిన అంతర్గత రోడ్డు

అధ్వానంగా అంతర్గత రోడ్లు

గాజులరామారం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): వర్షాలకు స్తీల్లోని రోడ్లన్నీ అధ్వానంగా తయారు కావడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని కైలాస్ హిల్స్, బాలయ్యనగర్, కమలమ్మనగర్, మహాదేవపురంలోని ప్రధాన అంతర్గత రోడ్లన్నీ వర్షాలకు దెబ్బతిన్నాయి. రోడ్లపై ఉన్న గుంతల్లో వర్షం నీరు నిలుస్తుండటంతో బురదమయంగా మారి మారుతోంది. దీంతో బస్తీల్లోకి వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై బురదమయంగా ఉన్న ప్రాంతాల్లో మట్టిని నింపి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

స్థలం ఆక్రమణపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదు

● బాధితుడి ఆరోపణ

షాపూర్‌నగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆక్రమణకు గురైన తన స్థలాన్ని కాపాడాలని ఆరు నెలలుగా అధికారులు, పోలీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండాపోయిందని గాజులరామారం డివిజన్ దేవభూమినగర్‌కు చెందిన శ్రీకాంత్ ఆరోపించాడు. తన స్థలాన్ని కాపాడాలని తాను పలువురు అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే చూస్తాం.. చేస్తాం అని అంటున్నారు తప్ప ఆ దిశగా పనులు చేయడం లేదని వాపోయాడు. కాలనీలో ఉన్న తన స్థలాన్ని గోవర్ధన్ అనే స్థానికుడు ఆక్రమించి, ఎలాంటి అనుమతులు లేకుండానే ఇల్లు నిర్మిస్తున్నాడని, ఈ విషయం ఎంతమందిని కలిసి విన్నవించుకున్నా అసలు పట్టించుకోవడం లేదని బాధితుడు ఆరోపించాడు. ఉన్నతాధికారులు తన సమస్యను పరిష్కరించాలని కోరాడు.



స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న గది

పగలే వీధి దీపాల వెలుగులు!

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వృథాను అరికట్టాలని ప్రజలకు హితబోధ చేస్తూ ప్రకటనలు గుప్పించే అధికారులు పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నా పట్టించుకోవడం లేదు. బుధవారం రంగారెడ్డినగర్ డివిజన్ మారుతీనగర్‌లోని ఏ వీధిలో చూసినా స్ట్రీట్ లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. దీంతో రాత్రి వేళల్లో సరిగా పని చేయని వీధి దీపాలు పగటిపూట ఎలా పని చేస్తున్నాయంటూ అధికారుల పని తీరును విమర్శిస్తున్నారు. ఇకనైనా స్ట్రీట్ లైట్లు పగటిపూట కాకుండా రాత్రి వేళల్లో మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మారుతీనగర్‌లో పగటిపూట వెలుగుతున్న వీధి దీపాలు

సార్లూ.. మాకివేం పాట్లు!

- పైప్‌లైన్ కోసం రోడ్డు పక్కన తవ్వి వదిలేసిన అధికారులు
- ఆ గుంతలో వర్షపు నీరు చేరి దుర్వాసన
- బౌరంపేట బస్టాప్ వద్ద ప్రయాణికులు, ఆటో డ్రైవర్ల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

దుండిగల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తా నుంచి బౌరంపేటకు వెళ్లే బస్టాప్ వద్ద కేబుల్ వైర్ల ఏర్పాట్ల కోసం రోడ్డును తవ్వి పూడ్చకుండా వదిలేశారు. అధికారులు మళ్లీ అటువైపే కన్నెత్తి చూడకపోవడంతో ఆ గుంతలో మురుగు నీరు చేరి దుర్వాసన వస్తుండటంతో బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులతో పాటు అక్కడే ఆటోలను పార్కింగ్ చేసే ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు.



బౌరంపేటకు వెళ్లే బస్టాప్ వద్ద రోడ్డుపైనే బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

రోడ్డును వేసి గుంతను మరిచారు..

గండిమైసమ్మ చౌరస్తాలో రోడ్డును వేసిన అధికారులు బౌరంపేటకు వెళ్లే బస్టాప్ వద్ద రోడ్డు పక్కన ఉన్న గుంతను పూడ్చడం మాత్రం మరిచి పోయారు. దీంతో ఆ గుంతలో మురుగు, వర్షపు నీరు చేరి భరింపలేని దుర్వాసన వస్తోంది. బౌరంపేట బస్టాప్ వద్ద షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు రోడ్డు పక్కనే నిలబడి బస్సుల కోసం వేచి చూస్తుంటారు. అక్కడే మురుగు నీటితో నిండిన గుంత ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో ముందుకంటే వెళ్లి రోడ్డుపై నిలబడటంతో ఒక్కోసారి ప్రమాదాలకు గురవుతున్నారు.

ముక్కు మూసుకోవాల్సిందే..

బస్టాప్ వద్ద ఆటో స్టాండ్ ఉంది. బౌరంపేటకు వెళ్లే ప్రయాణికులను ఇక్కడ నుంచి ఎక్కించుకెళ్తారు. గుంత నుంచి ఎగసి వస్తున్న దుర్వాసనను భరించలేక ముక్కు మూసుకోవాల్సి వస్తోందని ప్రయాణికులతో పాటు ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. దుర్వాసనను భరించలేక రోడ్డు పక్కన ఉన్న కొన్ని దుకాణాలను వ్యాపారులు ఖాళీ చేసి వెళ్లి పోయారాని స్థానికులు చెప్పారు.



గండిమైసమ్మ చౌరస్తా నుంచి బౌరంపేటకు వెళ్లే బస్టాప్ వద్ద మురుగు కూపంగా మారిన గుంత

సమస్యకు పరిష్కారం చూపండి



బౌరంపేటకు వెళ్లే బస్టాండ్ వద్ద నాలుగు నెలలు క్రితం పైప్‌లైన్ నిర్మాణం కోసం గోతులు తవ్వి మరమ్మతులు చేయకుండా వదిలేశారు. ఆ గోతుల్లో మురుగునీరు చేరి దుర్వాసన వస్తోంది. చిన్నపాటి వర్షం వచ్చినా ఆ గుంతతో పాటు రోడ్డుపైన నీరు నిలిస్తోంది. దీంతో వాహనదారులకు గుంత కనిపించక అందులోకి దూసుకుపోతున్నారు. పాదచారులకు కూడా గుంత కనిపించకపో ఆ మురుగునీటిలో పడిపోతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడంలేదు.

\- ఏసుబాబు, ఆటో డ్రైవర్, బౌరంపేట